RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 24 పేజీలు: 04 మంగళవారం 08 జూలై 2025

## 14 నుంచి కొత్త రేషన్ కార్డులు

మన సాక్షి గొంతుక డెస్క్ నెల 14వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు అందించబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని పనులు 18 నెలల తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో చేసి చూపుతున్నామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఒక్కో హామీని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తుంటే.. ప్రతిపక్షాలు ఆరు గ్యారెంటీలపై అనవసరంగా విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.




## 13మంది అడిషనల్ ఎస్పీల బదిలీ




మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో 13మంది అడిషనల్ ఎస్పీ (నాన్‌కేడర్)లను బదిలీ చేస్తూ హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారువీరిలో వెయిటింగ్‌లో ఉన్న ఐదుగురికి పోస్టింగ్‌లు ఇవ్వగా, ఇద్దరిని డీజీపీ ఆఫీస్‌కు అటాచ్ చేశారు. కాగా, ముగ్గురికి ప్రమోషన్‌తోపాటు, పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వస్తాయని, డీజీపీ జితేందర్ ఈ బదిలీపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?

### ఇది అదృష్టమో దురదృష్టమో తెలియదు




మన సాక్షి గొంతుక డెస్క్ ఇటీవలే మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కొత్త మంత్రి వాకిటి శ్రీహరి తనకు కేటాయించిన శాఖలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కింద తనకు ఇచ్చిన శాఖలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పదేళ్లలో ఆగమైన శాఖలను నాకు ఇచ్చారని వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ గందరగోళంగా ఉన్నాయన్నారు. తనకిచ్చిన ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయని చెప్పారు. "పదేళ్లలో కిందామీదా చేసి పడేసిన మత్స్యశాఖను నా చేతుల్లో పెట్టారు. పశు సంవర్ధక శాఖలో గొర్రెలు, బర్రెల్లో అంతా కిరికిరి చేశారు. యువజన సర్వీసుల శాఖను నాకు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?" అంటూ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

## స్థానిక సమరానికి సిద్ధంగా ఉండాలి

మన సాక్షి గొంతుక డెస్క్ స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల్లో వాతావారణం బీజేపీకి అనుకూలంగా ఉందన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ ప్రభావం ఎంత ముఖ్యమో, అభ్యర్థికి ఉన్న ఇమేజ్ కూడా అంతే ముఖ్యమన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ, మండల, మున్సిపాలిటీల పరిధిలో వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్న నాయకులంతా పోటీలో ఉండాలన్నారు.మిగిలిన వారంతా ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకోవాలని సూచించారు. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుందామన్న కసితో పని చేస్తున్నానన్నారు. మండలాధ్యక్షులు తమ మండలాల పరిధిలో అత్యధిక సర్పంచ్, వార్డు కౌన్సిలర్ స్థానాలను గెలిపించే బాధ్యతను తీసుకోవాలన్నారు. అందుకు తగిన ప్రణాళికను రూపొందించుకుని ఎన్నికల రంగంలోకి దిగాలని తెలిపారు.



## వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు

మన సాక్షి గొంతుక డెస్క్ వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోందని వెల్లడించారు.ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీలో "వన మహోత్సవం" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ మాట్లాడారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడా మహిళా సంఘాల్లో చేరాలని సూచించారు. ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల రుణాలు అందించామన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం చెప్పారు. ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామన్నారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.





## తెలంగాణలో అంతర్జాతీయ ఫిల్మ్ సిటీ

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో ఏర్పాటుకు ముందకువచ్చారు ప్రముఖ బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్. ఇందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సినీ నిర్మాణంలో కీలకమైన యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియో, ఏఐ, ఇతర సదుపాయాలను కల్పిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టూడియో నిర్మాణాన్ని తెలంగాణలో చేపడతానని అజయ్ దేవగణ్ తెలిపారు.




## 81 గ్రామాల ప్రజలకు గుడ్ న్యూస్..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలోని ఆ 81 గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ గ్రామాల్లో పూర్తిగా సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. తొలి విడతగా 81 గ్రామాలకు రూ. రూ. 1,273 కోట్లు ఖర్చు చేసి పూర్తి సౌర విద్యుత్ గ్రామాలుగా మార్చేందుకు ఈ మేరకు రెడ్కో టెండర్లు పిలిచింది. 81 గ్రామాల్లోని అన్ని ఇళ్లు, వ్యవసాయ బోర్లకు సోలార్ ప్లేట్లు అమర్చనున్నారు.దీంతో ఈ గ్రామాల్లోని ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా సౌర విద్యుత్ ను సమృద్ధిగా వినియోగించుకోవచ్చు మిగిలిన సౌర విద్యుత్ గ్రిడ్ కు సరఫరా అవుతుంది. అలాగే వ్యవసాయ బోర్లకూ సోలార్ ప్లేట్స్ ను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఆ కరెంట్ ను బోరుకు వినియోగించుకోవచ్చు. మిగిలిన సోలార్ కరెంట్ గ్రిడ్ కు సరఫరా అవుతుంది.



# సీఎం రేవంత్ రెడ్డితో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముచ్చట

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ బొటానికల్ గార్డెన్ లో సోమవారం జరిగిన వనమహోత్సవ సభా వేదిక మీద సీఎం రేవంత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కాసేపు ముచ్చటించారు. పర్యావరణ ప్రతిజ్ఞ ముగిసిన తర్వాత అంతా వారికి కేటాయించిన కుర్చీలో కూర్చున్నారు. సీఎం పక్కనే ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, యాదయ్య ఉన్నారు. ఈ గ్యాప్ లోనే క్లోజ్ గా మూవ్ అయిన యాదయ్య ఓ ముఖ్యమైన విషయం సీఎం చెవిలో పడేసినట్లు అనిపించింది. మన ఎమ్మెల్యేకు సీఎంతో ర్యాపో బాగుందని చేవెళ్ల నియోజకవర్గ శ్రేణులు సంతోషపడ్డారు.



# స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం...

కిల్లగన్ పూర్ మండల్ జూన్ 7 (మన సాక్షి గొంతు క ):ఖిల్లా గన్ పూర్ మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు శివ ఉపాధ్యక్షురాలిగా పుష్ప కార్యదర్శిగా సాయి సోషల్ మీడియా ఇంచార్జ్ గా శ్రీలత శిరీష సాయి తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ మెంబర్స్ గా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బెస్తా యాదగిరి పాల్గొని భవిష్యత్తులో విద్యార్థుల లోపల ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీసి మార్గంలో నడిచి వాళ్ళ హక్కులకై పోరాడి సమాజంలో ఉన్నతమైనటువంటి విద్యార్థులు గా తీర్చిదిద్దడమే తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# అందరు దైవ భక్తి కలిగి ఉండాలి

ఖిల్లా ఘన్పూర్ మండల్ . జూన్ 7 ( మన సాక్షి గొంతుక :)వనపర్తి జిల్లా, ఖిల్లా ఘనపూర్ మండల్ గట్టు కాడి పల్లి గ్రామంలో వెలిసిన వెంకటశ్వరా స్వామి సేవలో ప్రతి నెల 7 వ తేది పాల్గొనడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో శేషచార్యులు విక్రమ్ గోపాల్ రాళ్ల కృష్ణయ్య భూమయ్య మధు సుధన్ రెడ్డి సామ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

జులై 7 మన సాక్షి గొంతుకమండల(ఎం)కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు జ్ఞానేశ్వర్ తల్లి నర్సమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ



నాయకులు వారి పార్థివ దేహంపై పూలమలాలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్నీ పరామర్శించడం జరిగింది,అనంతరం ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు 5,000/- రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఏసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి నాయకులు నాగం లక్ష్మారెడి,రంగ స్వామి,దొంతరబోయిన భాస్కర్,వేముల నర్సింగరావు,ఎలగందుల మహేష్,బద్దుల వెంకన్న, తవిటి రాజు,గట్టు శేఖర్,కొంగరి విద్యాసాగర్,తొండల అనిల్ ,అజయ్,అర్జున్,సాయి తగితరులు పాల్గొన్నారు,



# బిఆర్ఎస్ నేత జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న...

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

ఖిల్లా ఘనపూర్ మండల్ ( మన సాక్షి గొంతుక ): వనపర్తి పట్టణ నాయకుడు కొవ్వూరు శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు శ్రీనివాసులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకుని కృతజ్ఞతలు తెలిపారు ఈ వేడుకలలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాణిక్యం అరుణ్ ప్రకాష్ ఉంగ్లం తిరుమల్ బండారు శ్రీను బండారు రఘు మిత్ర బృందం పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన బిక్షమయ్య గౌడ్





జూలై 7 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల మదిరే కమునిగుడెం నివాసి అయినా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్,అన్న బీసు శంకర్ గౌడ్, అలాగే ఆత్మకూరు గ్రామ నివాసి అయిన గట్టు నర్సమ్మ మరణించడం తో వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్,ఈ కార్యక్రమంలో యాస కవిత, కోరే బిక్షపతి, పంజాల వెంకటేష్, రమేష్,శ్రీనివాస్,లగ్గాని రమేష్ గౌడ్, గట్టు శంకరయ్య, గట్టు శీను తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07. రామకృష్ణాపూర్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండాను ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రాచర్ల సారీస్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ నాయకులు కన్నూరి రాజేందర్, ఆరింద సతీష్, మాజీ అధ్యక్షులు రేణిగుంట్ల పోశం, కాదాసి సంపత్,ఆర్ముల పోశం, సలిగొమ్ముల రమేష్, దాసారపు ఆగయ్య, రామిళ్ళ మల్లేష్, పూర్ణచందర్,కలువల శ్రీనివాస్, ల శంకర్, సుభాష్,గట్టయ్య, స్వామి, రాచర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయి రెసిడెన్సి కాలనీ అధ్యక్షులు అయిన సోమిరెడ్డి కి అభినందనలు

జులై 7 మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామ నివాసి అయిన వైయస్సార్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సోమిరెడ్డి చెంగిచెర్ల(హైదరాబాద్)శ్రీ సాయి రెసిడెన్సి కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ మన లింగరాజు పల్లి గ్రామం తరపున వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, మన గ్రామంలో పుట్టి పెరిగి వైయస్సార్ ఫౌండేషన్ తరపున గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న తరుణంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదిగి ఆయన సేవలు ఇంకా కొనసాగించాలని భగవంతుని కోరుకుంటూ, నా తరపు నుంచి గ్రామ ప్రజల తరపునుంచి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్న ఎర్ర నవీన్ రెడ్డి,



# ఏసిటి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07. రామకృష్ణాపూర్ పట్టణం తిలక్ నగర్ లో నివసిస్తున్న కొంద్రు రవి గత కొన్ని రోజులు గా లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సహాయం కోసం ఆత్మీయ చారిటబుల్ ట్రస్టును సంప్రదించారు. ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ వారు బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఏసిటీ అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో 10000/- వేల రూపాయలు చెక్ రూపంలో ఆర్థిక సహాయంఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆ కుటుంబానికి పెద్ద మనసుతో సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ఎస్. మహేందర్, ట్రెజర్ టి. సురేష్ , సభ్యులు జె. సత్తీష్ ,శరత్ బాబు,వెంకటేష్,కె.అశోక్,బి. తిరుపతి,కె. సంపత్,బి. లక్ష్మణ్,జె.శ్రీనివాస్ ,బి.భూమేష్ పాల్గొన్నారు.

# గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి ఘనసన్మానం

## వనమహోత్సవంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ శాలువాతో సత్కారం



శంషాబాద్, జూలై 7 (మన సాక్షి గొంతుక గొంతుక):రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రిని శంషాబాద్ మండల కాంగ్రెస్ నేతలు ఘనంగా సత్కరించారు.ఈ సన్మాన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జలపల్లి నరేందర్, ఎస్సీ విభాగ ఉపాధ్యక్షుడు దప్పు నవీన్, సంజయ్ యాదవ్, ధనుంజయ్, ఇస్మాయిల్, గణేష్ నాయక్, రమేష్, అశోక్, అంజన్న, రాముల నాయక్, రవి నాయక్, రఘు, కృష్ణ, నరసింహ ముదిరాజ్, దేవేందర్ కుమార్, సంజు, జగదీష్, శ్రీనాథ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ.పచ్చదనం పెంపుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత" అని తెలిపారు.ఈ



కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07.మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో 230 లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నంబర్ లు లాటరీ పద్ధతిలో 09-07-2025 (బుదవారం) ఉదయం 10:15 గంటల నుండి మంచిర్యాల ఆర్డీవో పర్యవేక్షణలో, మందమర్రి తహసీల్దార్ ద్వారా పోచమ్మ బస్తీ సమీపంలోని ఆర్‌సీఓఏ క్లబ్ (సింగరేణి క్లబ్) లో నిర్వహించబడుతుంది.కేవలం లబ్దిదారులను మాత్రమే లాటరీ నిర్వహించే ప్రాంగణం లోకి అనుమతిస్తారు.లబ్ధిదారులు తహసిల్దార్ కార్యాలయం ఇష్యూ చేసిన స్లిప్ తో పాటు ఆధార్ కార్డు/పాన్ కార్డు/ఓటర్ కార్డు లేదా ఇతర గవర్నమెంట్ ఇష్యూ చేసిన కార్డు లలో ఏదైనా ఒకటి వెంట తీసుకొని రాగలరని మందమర్రి తాసిల్దార్ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025



## ఈ నెల 9 నుండి 12 వరకు స్టేట్ లెవెల్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07. మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో ఈ నెల 9వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జూనియర్ గర్ల్ స్టేట్ లెవెల్ ఫుట్ బాల్ ఛాంపియమా షిప్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్స్ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, క్యాతన్ పల్లి మున్సిపల్ కమిషనర్ గాదె రాజు తెలిపారు. స్థానిక స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని, పోటీల్లో పాల్గొనే వారికి బోజన వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ పోటీలకు సింగరేణి సంస్థ అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం సంతోషదాయకమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంఆర్పీఎస్ ఆవిర్భావ వేడుకలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 7 హైదరాబాద్ ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకల ను సోమవారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు రఘు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల వారి ఆధ్వర్యంలో జెండా



ఆవిష్కరణ చేశారు, అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, తొలుత మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భూపాల్ పల్లి జిల్లా ఎం.ఈ.ఎఫ్ అధ్యక్షులు డాక్టర్ అర్షం స్వామి విచ్చేయగా వారిని శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా మాదిగ, మాదిగ ఉప కులాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణను సాధించినందుకై మాదిగ, మాదిగ ఉపకులాలను సంఘటితం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను మరియు అగ్రవర్ణ నిరుపేదలకు సైతం వికలాంగులకు వితంతువులకు ఆరోగ్యశ్రీ సబ్బండవర్ణ కులాలకు సేవ చేస్తూ ఎక్కడ అన్యాయం జరిగినా న్యాయం పక్షాన నిలబడి మాట్లాడిన ఏకైక వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు మంద రవి మాదిగ, బరుపట్ల కిరీటి ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ, మండల కార్యదర్శి అర్షం సాగర్ మాదిగ, సిలువేరు శ్రీనివాస్ మాదిగ, అర్షం సుధాకర్ మాదిగ, సంగే మహేందర్ మాదిగ మండల నాయకులు సతీష్ మాదిగ, కొమ్ముల సురేష్ మాదిగ, ఎల్కటి అనిల్ మాదిగ, అర్షం ప్రశాంత్ మాదిగ అర్షం మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మాదిగకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 7 హైదరాబాద్ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా సోమవారం హైదరాబాదులో మందకృష్ణ మాదిగ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిలువేరు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల భోగి అందించి శాలువాతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ:ఇటీవల సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో మందకృష్ణ మాదిగ పోరాటంలో సామాజిక ఆర్థిక రాజకీయ అసమానత లు లేని నూతన సమాజ నిర్మాణం కోసం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని అన్నారు. మాదిగ సమాజానికి దక్క వలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణ కు గురైన వర్గాలైన వికలాంగులు, వృద్ధులు, వితంతువుల, కోసం పోరాడి వారికి పెన్షన్ల పెంపుదలకై ఉద్యమం నిర్వహించారని గుర్తు చేశారు.

# పని గంటల పెంపుపై చికాగోస్ఫూర్తితో తిప్పికొడతాం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07. జులై 9న జరుగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరుతూ శాంతిఖని గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో సాంబారు వెంకట స్వామి తో పాటు ఇతర యూనియన్ నాయకులు సోమవారం మాట్లాడుతూ... కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్ లో పని గంటల పెంపును సూచించిన దానిని ప్రశ్నించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి వంత పాడుతూ పని గంటల పెంపుపై జీవో ఇవ్వడం సరైనది కాదని ఇదే చికాగో అమరుల స్ఫూర్తిని కించపరచడమేనని అన్నారు. ఈ లేబర్ కోడ్ లు కార్పొరేట్లకు యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని కార్మిక వర్గానికి ఏమాత్రం మేలు చేసేలా లేవన్నారు. కార్మిక సంఘాలకు నిర్వీర్యం చేసి కార్మికుల తరఫున ప్రశ్నించకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని, వేతన ఒప్పందాలకు గుర్తింపు సంఘానికి 51 శాతం ఓటింగ్ కావాలనలనడం సరైనది కాదని అన్నారు. ఈ చట్టాలు చేసిన ప్రభుత్వానికే 51 శాతం ఓట్ల మెజార్టీ రాలేదని విమర్శించారు. బొగ్గ రంగమే కాకుండా దేశవ్యాప్తంగా రైతులు అన్ని పరిశ్రమల సంఘటిత అన్ని రంగాలలో చేస్తున్న ఈ సమ్మెకు సింగరేణిలో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు చెప్ప నర్సయ్య, దాగం.మల్లేష్, ఐ ఎన్ టి యు సి నాయకులు కుక్కల.ఓదెలు, వెంకట స్వామి లతో పాటు దాసరి.తిరుపతి గౌడ్, జడల.ప్రవీణ్ ,హనుమంత రావు, దాడి.రమేష్, మిట్టపల్లి.రమేష్ లు పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ జాతర ప్రదేశాన్ని పరిశీలించిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07. క్యా తన్ పల్లి మున్సిపాలిటీలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ జాతర నిర్వహణ, ఏర్పాట్లపై మైసమ్మ ఆలయంను మందమర్రి సీఐ శశిధర రెడ్డి, సోమవారం సందర్శించారు. ఈనెల 20 ఆదివారం జరిగే ఆషాడ మాస బోనాల జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి. రాజశేఖర్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అన్నెపు ప్రభుకు కీలక బాధ్యత

### భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక



రాజేంద్రనగర్, జూలై 7 (మన సాక్షిగొంతుక):రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘానికి కొత్త అధ్యక్షుడిగా శంషాబాద్‌కు చెందిన అన్నెపు ప్రభు ముదిరాజ్ ఎన్నికయ్యారు. రాజేంద్రనగర్‌లోని ఏఆర్ దేవరాజ్ భవన్‌లో శనివారం జరిగిన ఏఐటీయూసీ%-%బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సమావేశంలో ఆయనను రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు. వారంతా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అన్నెపు ప్రభుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నెపు ప్రభు మాట్లాడుతూ"భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం పోరాడటం నా ప్రధాన లక్ష్యం. వారి జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా సంఘం తరఫున అన్ని చర్యలు తీసుకుంటాను. ప్రభుత్వాన్ని ఒత్తిడికి లోనుచేస్తూ, పథకాలు అందేలా చూడటం నా బాధ్యత" అని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు మద్దతుగా నిలిచారు. యువత నాయకత్వ బాధ్యతల్లోకి రావడం పట్ల రాష్ట్ర నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇదేనా మీ రైతు మేలు..?



కేశంపేట, జూలై 07 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో కరెంట్ సిబ్బంది నిర్లక్ష్యం మరో రైతును కన్నీళ్లు పెట్టించింది. సోమవారం ఉదయం నుంచి తన పంట పొలానికి కరెంట్ లభించకపోవడంతో, నీటి సరఫరా ఆగిపోయి, మొలకలు రావడం లేదని రైతు అశ్రఫ్ వాపోయాడు. దీంతో ఆరు నెలల శ్రమ ఒక్కసారిగా నీరుగారిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. లైన్‌మెన్ సిబ్బంది వద్దకు ఫిర్యాదు చేసినప్పటికీ, "సాంకేతిక సమస్య" అంటూ నిర్లిప్తత కనబరిచారన్న ఆయన, ఈ నిర్లక్ష్యం వల్లే తన వరి పంట పూర్తిగా నష్టపోయిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఒక్క వారం కరెంట్ లేకపోయినా ఎఫెక్ట్ ఉండదు. కానీ మొలకల దశలో కరెంట్ ఆగిపోతే.. అన్నీ నాశనం అవుతాయి. మేము చెప్పినా అధికారులు స్పందించడం లేదు. ఎవరిని నమ్మాలి?" అని ప్రశ్నించారు అశ్రఫ్. ఈ పరిస్థితిపై తీవ్ర అసంతృప్తితో స్థానిక కరెంట్ కార్యాలయం ఎదుట అశ్రఫ్ నిరసనకు దిగారు. రైతులను నిర్లక్ష్యంగా చూడని విధంగా, బాధ్యతలేని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## వ్యాపార రంగంలో వృద్ధి చెందాలి

### దేవా ఫుడ్ కోర్టును ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలెయాదయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సంగారెడ్డి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన దేవా ఫుడ్ కోర్ట్ ని సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించి, ప్రొప్రేటర్ మురళీకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెస్టారెంట్ విజయంతంగా ముందుకు నడవాలని, రాబోయే రోజుల్లో వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని, వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లపుడు తోడుండాలని కోరుకుంటున్నానని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కస్టమర్లకు సేవలు అందించాలని సూచించారు. ఎమ్మెల్యేను ఫుడ్ కోర్టు యజమాని మురళీకృష్ణ శాలువాతో సత్కరించారు. ఫుడ్ కోర్టు యజమాని మురళి కృష్ణ, డా. సౌజన్య దంపతులను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మాజీ సర్పంచులు రవీందర్ గౌడ్, శ్రీనివాస్, మాణిక్యం, డా. విజయకుమార్, డా. అనూష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ప్రజల గొంతుకై ప్రశ్నిస్తే అరెస్టులా

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 7 హైదరాబాద్ అబ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులను అబ్రాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి అబ్రాబాద్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ జిల్లా నాయకులు నోముల శంకర్ గౌడ్ బాత్క అరవింద్ యాదవ్ నోముల అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన .. ప్రేమ్ కుమార్ గౌడ్

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామలో.. యువకుడు కుంభం శ్రీశైలం యాదవ్ కుమారుని తొట్టెల ఫంక్షన్ కార్యక్రమానికి వచ్చి ఆశీర్వదించిన యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్. వట్టెల లింగం యాదవ్ , దశరత్ , కర్నేకోట నరేష్ , తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పారదర్శకంగా 100 శాతం హక్కులతో
# ప్రభుత్వం ఫార్మా రైతులకు స్లాట్లు అందజేస్తుంది




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:పారదర్శకంగా వంద శాతం హక్కులతో ప్రభుత్వం ఫార్మా రైతులకు స్లాట్లు అందజేస్తుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. కందుకూరు మండలం మీరా?న్ పేట్ రెవెన్యూలో ఏర్పాటు చేసిన లేఅవుట్లో యాచారం, కందుకూరు మండలాల పరిధిలోని 7 గ్రామాలకు చెందిన భూనిర్వాసితులకు సోమవారం లబ్ధిదారుల చేతుల మీదుగా లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని సదుపాయాలతో లేఅవుట్ ను రూపొందించి ప్రభుత్వం రైతులకు విలువైన స్థలాలను అందిస్తుందని, అదే విధంగా రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరిస్తూ రిజిస్ట్రేషన్ సైతం చేసి ఇస్తుందని తెలిపారు. ఇదే లేఅవుట్ నుంచి భవిష్యత్తులో రేడియల్ రోడ్డు వస్తోందని, రైతులు ఎవరూ ప్లాట్లను అమ్ముకోవద్దని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ అక్కడే ప్రత్యేంగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. మొదటి రోజు 670 మంది రైతులకు లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించారు.ఈ ప్లాట్ల కేటాయింపు కార్యక్రమంలో టీజీఐఐసీ (తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ) యం.డీ. కె.శశాంక్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు జగదీశ్వర్రెడ్డి, అనంతరెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాచారం మండలంలో
## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: యాచారం మండలంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ కోరారు. మండల పరిధిలోని కొత్తపల్లి, తక్కల్లపల్లి, నందివనపర్తి, నజ్దిక్ సింగారం, అయ్యవారిగూడ, యాచారం గ్రామాలలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై పాల్గొనాలని అన్నారు.

## మందకృష్ణ మాదిగకు గిద్దె రాజేష్ జన్మదిన శుభాకాంక్షలు



షాద్ నగర్, జూలై 7 (మన సాక్షి గొంతుక):పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను హైదరాబాద్లోని నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, నాయకులు సైదులు, వినయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



స్టేషన్ ఘన్పూర్, జూలై 07, (మనసాక్షి గొంతుక) : పేదప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం




శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 26మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 26లక్షల 03వేల 016రూపాయల విలువగల చెక్కులు, 22మంది సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 10లక్షల 31వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఒక్క స్టేషన్ ఘన్పూర్ మండలంలోనే ఇప్పటి వరకు 2వేల 721మంది లబ్ధిదారులకు సుమారు 23కోట్ల 71లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. పేద వర్గాల ఆకలిని తీర్చాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు 64లక్షల మంది రైతుల ఖాతాలలో 8వేల 600కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డివిస్ వెంకన్న, తహసీల్దార్ వేంకటేశ్వర్లు, కాంగ్రెస్ నేతలు భూర్ల లతాశంకర్, ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి, పోగుల సారంగపాణి, గట్టు రమేష్ గౌడ్, పులి యాకయ్య గౌడ్, కాంగ్రెస్ నేతలు సింగపురం వెంకటయ్య, ఆరేళ్లి అశోక్, తోట సత్యం, నీల ధనలక్ష్మి రాములు, బూర్ల రాజు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## సుంకిరెడ్డి ఆధ్వర్యంలో కంటి వెలుగు
## కల్వకుర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




కల్వకుర్తి, జూలై 07(మన సాక్షి గొంతుక):ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని,సికేఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం మూడో రోజు కూడా విజయవంతంగా కొనసాగింది. శిబిరాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... "ప్రజల కంటి ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. అవసరమైన వారికి ఉచితంగా చికిత్స అందిస్తాం" అని పేర్కొన్నారు.శిబిరంలో సోమవారం రోజు 700 మందికి పైగా హాజరయ్యారు. 550 మందికి కంటి పరీక్షలు, 350 మందికి ఉచిత కంటి అద్దాల పంపిణీ జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అలాగే 30 మందిని కంటి శుక్లాల శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశామని, రేపటి నుంచే సర్జరీలు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీరాములు, యూసఫ్ బాబా, మల్లయ్య, గణేష్, శ్రీపతి, శేఖర్, రవి, యాదయ్య, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాటంతోనే ఏబీసీడీ వర్గీకరణ సాధ్యం



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతిని ధి జులై 7గద్వాల మండల్ గోనుపాడ్ గ్రమ%శీ%లో 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూపద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అణగారిన కులాల ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిజమైన పండుగని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 సంవత్సరాలుగా ఏబీసీడీ వర్గీకరణ సాధించుకొనుటకై అలుపెరుగని పోరాటంతో ఏబీసీడీ వర్గీకరణ సాధించుకొనుటకు ఉద్యమం చేస్తూనే మానవత దృక్పథంతో ఆరోగ్యశ్రీ పథకం సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే చెందిందని అన్నారు. అదేవిధంగా వృద్ధులు,వితంతు, వికలాంగులకు పెన్షన్ల పెంపుకై పోరాటం




## ఫార్మాసిటి భూసేకరణ రైతులకు న్యాయం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది.మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేకంగా చేపట్టిన చర్యలతో,నష్టపోయిన రైతులకు ఎకరా భూమికి గుంట చొప్పున భూమిని ఇవ్వాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించింది.అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రైతులకు పట్టాలు పంపిణీ చేయబడిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించబడుతుండటంతో,కందుకూరు మండల టీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025



## ఈ నెల 9న శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో 42 దుకాణాల వేలం పాట

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫేజ్-%×% డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో (42) వాణిజ్య దుకాణాలకు ఈనెల తొమ్మిదవ తేదీన వేలం పాట వేయబడుతున్నాయని డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలోని నివాసితుల సంక్షేమ సంఘం సభ్యులను సంప్రదించగలరని వారు కోరారు.



## చిగిరింత నరసింహా రెడ్డి చేతుల మీదుగా వి.ఎస్.కేర్ హాస్పిటల్ ప్రారంభం.

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ ఎక్స్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వి.ఎస్.కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పోరెడ్డి భాస్కర్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,గజ్జెల రాంచందర్,హాస్పిటల్ యాజమాన్యంలో డా.రామ్ ప్రదీప్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా మల్టీస్పెషాలిటీ సేవలపై సిబ్బంది అవగాహన కల్పించారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పిటల్ అధికారి డా.రామ్ ప్రదీప్ సంకల్పం ప్రకటించారు.



## నాణ్యతతో రోడ్డు పనులు పూర్తిచేయాలని అధికారులకు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు

పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు రోడ్డుపనులు పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు వరకు మంజూరైన రోడ్డుపనులను మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:-గ్రామస్థులు భారీగా రాకపోకల కోసం ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నా రోడ్డుపై గుంతలు,దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా పనులను పూర్తిచేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువ నేత జన్మదిన వేడుకలు .....



మన సాక్షి గొంతుక /కుత్బుల్లాపూర్ నియోజకవర్గం/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ /పెల్లి మెల్లి సురేష్ .కుత్బుల్లాపూర్ నియోజవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యువ నేత కొలను రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కుల్బులాపూర్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి చేతుల మీద ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు మరియు ఒకటి డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి నవీన్,రాఘవేందర్ రెడ్డి ,గొల్ల నర్సింలు,శ్రీధర్,బుగ్గారెడ్డి,పవన్, రామస్వామి, వంశీ ,అఖిల్ ,తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు.



# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొనాలి





మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షకులుపెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమావేశం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఉద్యోగ భద్రతకు విఘాతం కలుగుతుంది. 8గంటల పని దినాలను 12 గంటలకు పెంచడం సరికాదు. కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలి. ఈఎస్, ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. రైతులకు కనీసం మద్దతు ధర అమలు చేయాలి. ఢిల్లీలో రైతులు చేసినా పోరాటానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి నిధులు కేటాయించాలి. 200 రోజుల పని దినాలు పెంచి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కూలీలకు కూలి వేతన చట్టాలు తీసుకురావాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. ప్రతి మహిళకు 2500 మహిళా సాధికారిక అమలుకు నోచుకోవడం లేదు. కళ్యాణ లక్ష్మికి, గృహలక్ష్మి నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతాల మధ్య విద్వేషాలు పెంచి కేంద్ర ప్రభుత్వం తమ పబ్బం గడుపుకుంటుందన్నారు. కార్మికులకు, కర్షకులకు నష్టం కలిగించే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ప్రజా సంఘాల నాయకులు పగడాల యాదయ్య ,చంద్రమోహన్, మధుసూదన్ రెడ్డి, కందుకూరి జగన్, సుమలత, కవిత, ప్రకాష్ కరాత్, శంకర్, పంది జగన్, గణేష్, విజయమ్మ, సామెల్, ప్రణయ్, నరసింహ, అంజయ్య, రామచందర్, జంగయ్య ,బుగ్గ రాములు ఎల్లేశ, సప్న తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ షెడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బురుజు హనుమాన్ దేవాలయం వద్ద నూతన షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి తో కలిసి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పుర ప్రముఖులు,మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. అప్పటి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీసుకున్న ప్రత్యేక మద్దతుతో, రైతులకు ఎకరా నష్టానికి ఒక గుంట భూమి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ విజ్ఞప్తిని అంగీకరించిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు.ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించబడుతున్న సందర్భంలో, కందుకూరు మండల టీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డికి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.లఈ కార్యక్రమంలో కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఖబ్రస్తాన్ కు 2. 50 లక్షలు నిధులు మంజూరు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07.జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఉన్న ఖబ్రస్థాన్‌లో రూ.2.50 లక్షల మంజూరైన నిధులతో సెంట్రల్ లైటింగ్ పనులకు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర లేబర్ మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ చెన్నూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ పనులను ప్రారంభించారు. అనంతరం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమా మసీదు ఇమామ్ జియా ఉల్ హఖ్, మసీదు ప్రెసిడెంట్ యూసుఫ్, వైస్ ప్రెసిడెంట్ అన్వర్ అలీ, జనరల్ సెక్రెటరీ జహీరుద్దీన్, క్యాషియర్ మొయిజుద్దీన్, గ్రామ ప్రముఖులు రఫీక్, ఖాలిద్, ఆరిఫ్, ఫసియొద్దీన్, నవాజ్, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శస్త్రచికిత్స అనంతరం ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బీజేపీ నేతలు

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ...ఇటీవల కాలి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి,మాజీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,బీజేపీ సీనియర్ నాయకులు గంగాపురం అమరేందర్ రెడ్డి మరియు జిల్లా దిశ కమిటీ సభ్యుడు అంబోజి శ్రీనివాస్ లు ఎంపీ ని పరామర్శించారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కల్లు గీత సెల్ ఇన్చార్జిగా కత్తి వెంకటస్వామి...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 7 హైదరాబాద్ గాంధీభవన్ లో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం.పీసీసీ తరఫున తెలంగాణ కల్లు గీత సేల్ ఇన్చార్జిగా నియామకం అయినటువంటి కత్తి వెంకటస్వామి ని ఆహ్వానించి పార్టీ ఆఫీసులో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకు వేల్లాలో ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా గీతా సెల్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ గా నియమించినటువంటి కత్తి వెంకటస్వామి ని వారు ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07.మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీలో విషాద సంఘటన చోటు చేసుకుంది. జీవితంపై తీవ్రమైన విరక్తితో కటకం శ్రీనివాస్ (45) అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని భార్య కటకం రమ్య తెలిపిన వివరాల ప్రకారం, శ్రీనివాస్ గతంలో లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడు. సుమారు 15 సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుండి శారీరకంగా ఏ పనీ చేసుకోలేని పరిస్థితిలో ఉండటంతో పాటు, తీవ్రమైన మానసిక వేదనతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో, సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని భార్య కటకం రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



# శంషాబాద్ అభివృద్దే లక్ష్యం

## పాలమాకులలో రూ.2 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, జూలై 7 (మన సాక్షి గొంతుక):గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. సోమవారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామంలో రూ.2 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ..“ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా నేరుగా తెలియజేస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తాం” అని హామీ ఇచ్చారు.రైతులకు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పలు మేలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తన్వి రాజ్, సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి, శ్రావణ్ గౌడ్, ఉమ్లు నాయక్, గుడాల కృష్ణ, రవి నాయక్, శ్రీనివాస్ యాదవ్, సతీష్ యాదవ్, కోటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, ఫక్రుద్దీన్, ఆనంద్, మల్చలం లింగమయ్య, పొగాకు మల్లేష్, సిద్ధు, తహసీల్దార్ రవీందర్ దత్తు, ఎంపీడీవో ముని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 07. సమాజంలో ఉన్న అనేక అసమానతులను రూపుమాపడానికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగిందని ఎమ్మార్పీఎస్ మందమర్రి మండల ఇన్చార్జ్ జీడి సారంగం మాదిగ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మార్పీఎస్ జెండాను సీనియర్ నాయకుడు నల్లాల చలపతి మాదిగ ఆవిష్కరించారు.కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చిలుముల రాజు మాదిగ, సీనియర్ నాయకులు కంబాల రాజానర్సు మాదిగ, వాసాల శంకర్ మాదిగ,దాసరి రాజనర్సు మాదిగ, సంగీత సంతోష్ మాదిగ, ఉప్పులేటి నరేష్ మాదిగ, ఆసం కొమురయ్య మాదిగ, నంది పాట రవి మాదిగ, విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శ్రీనివాస్ మాదిగ, ఆసంపల్లి మల్లేష్ మాదిగ, రత్నం మొగిలి మాదిగ, కలువల శ్రీనివాస్ మాదిగ, మల్లేష్ మాదిగ, కొమురయ్య మాదిగ, వేల్పుల రవి మాదిగ, కాంపెల్లి కుమార్ మాదిగ, కాంపెల్లి రవి మాదిగ, మొగిలి మాదిగ, సది మాదిగ తదితరులు పాల్గొన్నారు.




# విస్తృతంగా వాహనాలు తనిఖీలు

## రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్

మన సాక్షి గొందిక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 7గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ మరియు వారి సిబ్బంది జోగులాంబ గద్వాల జిల్లానేరాల నియంత్రణలో భాగంగా గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు గద్వాల రూల్ ఎస్ఐ సిహెచ్. శ్రీకాంత్ మరియు వారి సిబ్బంది. జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం %బా=% విద్యానికేతన్ కమాన్ (పూడూరు ఎర్రవల్లి క్రాస్ రోడ్) దగ్గర నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలు ను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తో పాటు ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,తో పాటు వారి సిబ్బంది ఉన్నారు.



# విఎస్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

## ముఖ్య అతిథులుగా కిచ్చన్న లక్ష్మారెడ్డి,దేప భాస్కర్ రెడ్డి.

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా నిర్మించిన వి.ఎస్ కేర్ మల్టీ స్పెషాలిటీ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి,టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.కిచ్చన్న జ్యోతి వెలిగించి హాస్పిటల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ:-ప్రజలకు సురక్షితమైన,సమగ్రమైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి ఆధునిక హాస్పిటల్స్ అవసరం.వి.ఎస్ కేర్ హాస్పిటల్ ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చే కేంద్రంగా నిలవాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,కార్యకర్తలు,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గూడూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో మొహర్రం



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండలం లోని గూడురు గ్రామంలో భక్తి శ్రద్ధలతో మొహర్రం పురవీధుల నుండి ముస్లిం సోదరులు పిరీలను ఊరేగించారు కార్యక్రమం లో కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్ ముస్లిం సోదరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపేటలో విద్యుత్ సమస్యలపై రైతుల ఆగ్రహం

## సబ్‌స్టేషన్ ముందు నిరసన, స్పందించని అధికారులు



కేశంపేట, జూలై 7 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో విద్యుత్ సరఫరా బాగా నిరాశాజనకంగా మారింది. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకూ విద్యుత్ లేకపోవడంతో పంట మొలకలు లేక నష్టం ఎదురైందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.రైతు అశ్రఫ్ అలీ నాయకత్వంలో కొత్తపేట సబ్ స్టేషన్ వద్ద రైతులు నిరసన చేపట్టారు. “విద్యుత్ అధికారులు,చెప్పినా స్పందించడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తాం” అని వారు హెచ్చరించారు.ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ...చాలామంది రైతులు డీడీలు కట్టినా ఇప్పటికీ వారికి కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లూస్ వైర్లు అందించలేదని” అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.ఒక వారం రోజులలో లోపు సమస్యలు పరిష్కరించకపోతే... అధికారులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తాము సృష్టిస్తాం,” అని నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని నవీన్ హెచ్చరించారు.

# అంగన్వాడి సెంటర్లో స్టేషనరీ పంపిణీ చేసిన లావణ్య జగన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం




నియోజకవర్గం మహేశ్వరం మండలం మంఖల్ గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో. చిన్నారులకు స్టేషనరీ పలకలు వివిధ రకాల స్టేషనరీలు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది అంతేకాకుండా తల్లిదండ్రులు మరియు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం తుక్కుగూడ కాంట్రాక్టర్ అంగన్వాడి మంఖల్ సి డి పి ఓ శాంతి శ్రీ సూపర్వైజర్ విద్యావతి అంగన్వాడీ టీచర్స్ జి నిర్మల, కే వెంకటేశ్వరి, టీ మమత, హెల్పర్స్ ౧- పద్మ, ప్రియాంక, పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# బిఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం ఇటీవల ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేసుకుని త్రిపురారం మండలం, చేన్నాయిపాలెం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు కొనకంచి సత్యనారాయణ ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పామోజీ వెంకటాచారి, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, %జూఖఎం% వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, భైరం కృష్ణ అనుముల శామ్ సుందర్ రేడ్డి, మాజీ ఎంపీటీసీ మజికపు వెంకట్ రేడ్డి, త్రిపురారం పట్టణ అధ్యక్షులు జంగిలి శ్రీను, చింత కాయల యాదయ్య,మాజీ మార్కెట్ డైరెక్టర్ ధైద రవి, మాజీ ఎంపీపీ జానయ్య, దోరెపల్లి కొండల్, జంగిలి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిమాదిగల ఆకాంక్ష నెరవేర్చి మాదిగల జాతిపిత ఎస్సీ వర్గీకరణ సాధకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దండోరా ఉద్యమం స్థాపించి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముస్తాబాద్ మండల గూడెం గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మండేపల్లి మహేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం దగ్గర జెండా ఆవిష్కరించరు. ఈ సందర్భంగా మాట్లాడుతూసామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు తాటి పెల్లి రణధీర్, కార్యదర్శి కొమ్ము ప్రశాంత్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కొమ్ము రామచంద్రం, గద్దల కిషన్, తాటిపెల్లి నరసయ్య, పొన్నాల బాబు, కొమ్ము బాలయ్య, తాటిపల్లి శంకర్, సడిమెల బాలయ్య, బట్టు రాజయ్య, బుదయ్య, బట్టు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా హక్కులకు బీజేపీ యువ మోర్చా మద్దతు




హైదరాబాద్, జూలై 7 :మన సాక్షి గొంతుకతెలంగాణలో విలేఖరులపై జరుగుతున్న దాడులను బీజేపీ యువ మోర్చా తీవ్రంగా ఖండించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ అన్న సూచనల మేరకు, రాష్ట్రంలోని మీడియా సంస్థలకు మద్దతుగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామని యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ తెలిపారు.కేటీఆర్ చేసిన తప్పులను మీడియా ప్రచురించిందని ఓర్వలేని టీఆర్ఎస్ నేతలు గుండాగిరికి దిగడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంలో విలేఖరులు స్వేచ్ఛగా పనిచేయాల్సిన హక్కు ఉందని, ఆ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే కేసీఆర్‌కు, కేటీఆర్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.తెలంగాణలో న్యాయంగా పని చేస్తున్న విలేఖరులను బెదిరించేందుకు టీఆర్ఎస్ నేతలు చేస్తున్న యత్నాలను తిప్పి కొడతామని స్పష్టం చేశారు. ప్రజలకే కాదు, మీడియాకు కూడా తలెత్తిన దుర్గతులపై బీజేపీ యువ మోర్చా కఠినంగా స్పందిస్తుందని తెలిపారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 08 జూలై 2025



## టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో ఎం డి ఆర్ టి అందుకున్న గ్యార మల్లేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం :టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఉప్పల్ లోని ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ లో కందికంటి విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సౌత్ హెడ్ యాడాల భరణి దిల్ సుక్ నగర్ బ్రాంచ్ అధికారుల మధ్యలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో చేరిన మూడు నెలల్లోనే ఎమ్ డి ఆర్ టి అనే అవార్డును అందుకున్న గ్యార మల్లేష్.అవార్డును అందుకున్న గ్యార మల్లేష్ మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితులలో ఎవరికి ఎప్పుడూ ఏమవుతుందో తెలియని పరిస్థితి. మనం ప్రతిరోజు పేపర్లల్లో న్యూస్ లల్లో చూస్తూనే ఉన్నాం. చిన్న వయస్సు వాళ్ళు కూడా హార్ట్ ఎటాక్ లాంటి ప్రమాదాలు జరిగి ఇంటిని పోషించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం రోడ్డుపై పడాల్సిన పరిస్థితి. మనం 12 సంవత్సరాలు మనం పాలసీ తీసుకుంటే దాదాపు 30 కోట్ల నుంచి 100 కోట్ల వరకు మనం బ్రతికున్నప్పుడే తీసుకోవచ్చు. ఒకవేళ అకస్మాత్తుగా మరణించిన లేదా యాక్సిడెంట్ అయ్యి బెడ్ కే పరిమితమైన మొదటగా 90 లక్షలు టాటా కంపెనీ నుంచి ఇచ్చి మళ్లీ తర్వాత 85 సంవత్సరాలు లోపు ఎప్పుడు చనిపోయినా మళ్లీ కోటి రూపాయలు వస్తాయి. ప్రతి ఒక్కరూ ఈ టాటా లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుని మనం మరణిస్తేనే కాదు మనం బ్రతికున్నప్పుడు కూడా కొన్ని కోట్ల రూపాయలు తీసుకునే విధంగా, మనం లేనప్పుడు మన కుటుంబాలు రోడ్డు మీద పడకుండా ఉండాలంటే టాటా లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లు, లీడర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి






మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8700 కోట్లు స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని సాగర్ రహదారిపై ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే వై ప్రణయ్, బి. శంకర్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని అన్నారు.ప్రభుత్వాలు విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన విద్యార్థులకు ఇవ్వాల్సిన 8700 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం సిగ్గుచెట్టు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు. కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు.నేటికి విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్థ పట్ల చిత్త శుద్ధి లేదని అర్థం అవుతుందని అన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పోరాటాలకు పూనుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి శ్రీకాంత్, యం. శ్రీకాంత్ ,జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, తరంగ్, నాయకులు విప్లవ్, లక్ష్మణ్, చరణ్ , అజయ్, వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆస్తుల కోసం కాదు మా పోరాటం
# ఆరడుగుల జాగా కోసం
## దెబ్బడగూడ స్మశాయవాటిక కోరకు నిరాహార దీక్ష

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం దెబ్బడగూడ గ్రామంలో ఆస్తులు అడగడం లేదు మీ యొక్క భూములు అడిగాడం లేదు మనిషి మరణిస్తే కావలిసీనదే 6 అంగులల్ల జగ వాటిక్కకోసం మా పోరాటం మాజీ సర్పంచ్ ద్యారంగుల జంగయ్య , రావిచెట్టు వెంకటయ్య, ద్యారంగుల విట్టల్, ద్యారంగుల శ్రీరాములు, ద్యారంగుల సత్యనారాయణ, ద్యారంగుల నగేష్, ద్యారంగుల జంగయ్య, మోడీ యాదయ్య, ఎండీ ఖాసీం, కాస రాజు, కాసా శేఖర్, ద్యారంగుల దర్శన్, రామవత్ జైపాల్ , పులి సత్తయ్య, ద్యారంగుల లక్ష్మయ్య , ద్యారంగుల కిష్టయ్య, మల్లేష్ , ద్యారంగుల శ్రీను , ద్యారంగుల యాదగిరి, ద్యారంగుల జంగయ్య ,రాఘవేందర్ గౌడ్, నీలం బాబు ముదిరాజ్, మల్లెపల్లి బాలరాజ్, మల్లెపల్లి సురేష్, వంక రాజేందర్, మల్లెపల్లి కృష్ణ ,ద్యారంగుల శ్రీనివాస్, వరికుప్పల జంగయ్య, రావిచెట్టు శ్రీనివాస్ రావిచెట్టు అరుణ్ ,సిద్దు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం/యాచారం కందుకూరు మండలంలోని మీర్ ఖాన్ పేట్ వద్ద ఫార్మా రైతుల కోసం కేటాయించిన ప్లాట్లను డ్రా పద్ధతి ద్వారా రైతులకు అందజేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విషం చిమ్మే ఫార్మాసిటీ వద్దని తాను మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశానని, ఆ పోరాట ఫలితంగా కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ కాకుండా గ్రీన్ ఫార్మసిటిని ఏర్పాటు చేసామని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని, ఇక్కడి భూములు బంగారం కంటే విలువైనవిగా మారుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని దేశంలోనే అతిపెద్ద సీటీ గా పూర్తిగా ఈ ప్రాంతం అవతరిస్తుందని,ఈ ప్రాంతం నుంచి రేడియల్ రోడ్డు వెళుతున్నందున ఫార్మా రైతుల కోసం ఏర్పాటుచేసిన లేఔట్ లో ధరలు పెద్ద ఎత్తున పెరిగే అవకాశాలు ఉన్నాయని, రైతులు తక్కువ ధరలకు ప్లాట్లు అమ్ముకోవద్దని ఆయన రైతులకు సూచించారు.అలాగే ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం సేకరించిన 2500 ఎకరాల పట్టా భూముల రైతులను కూడా త్వరలో పిలిపించి వారితో మాట్లాడి ఒప్పించి మెప్పిస్తామని అన్నారు. రైతుల కోరుకునే విధంగా పరిహారం అందిస్తామని ఆయన తెలిపారు. నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూముల రైతులకు కూడా అన్ని రకాలుగా న్యాయం చేస్తామని గిట్టని వారు చేస్తున్న విషప్రచానాన్ని నమ్మవద్దని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి , ఫ్యూచర్ సిటీ ఆతారిటీ చైర్మన్ శశంక, ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డీవోలు అనంత రెడ్డి , జగదీశ్వర్ రెడ్డి , డీసీపీ సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం స్వామికి జన్మదిన శుభాకాంక్షలు

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం స్వామి కి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్,తంగళ్లపల్లి మండల కేటీఆర్ సేన అధ్యక్షులు నందగిరి భాస్కర్, జిల్లా మానవ హక్కుల ప్రెసిడెంట్ జాహింగిర్,నరేంద్ర చారి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు మీడిదొడ్డి యాదగిరి, సుంచు గణేష్,శీలం వెంకటేష్,కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరిదిలీప్,మనీష్

## విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని తెలంగాన పబ్లిక్ స్కూల్ ఆరుట్ల లో సోమవారం గ్రామ ఆర్ఎంపి డాక్టర్ ల ఆధ్వర్యంలో మలేరియా, డెంగ్యూ ,కలర,లాంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వాటి పైన అవగాహన సదస్సు పాఠశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు ప్రతి రోజు ఉదయం లేవగానే గోరువెచ్చని నీరు త్రాగాలని,ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని,పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,చల్లని పదార్థాల తినవద్దని, జంక్ ఫుడ్ ను దూరంగా ఉండాలని కోరారు. ఇలా విద్యార్థులకు పలు సూచనలు చేసారు.అలానే పాఠశాల ఉపాధ్యాయులు కూడా పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య అభివృద్ధి కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, యండి జానీపాషా, చిందం శ్రీశైలం, లాలగారిజంగయ్య, ఆర్ఎంపి డాక్టర్ లు పోలేపల్లి దశరథ, ఎండి అసిఫ్ ఖాన్, కుమార్, శ్రీశైలం పాఠశాల ఉపాధ్యాయులు పాపిరెడ్డి, మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి:రామకృష్ణాపూర్, జూలై 07. అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయా భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ ఏ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఏసీపీలు ప్రకాష్, రవికుమార్, వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, అటవీ రేంజ్ అధికారులతో అటవీ భూముల ఆక్రమణల నిరోధంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అటవీ చట్టాలను ఉల్లంఘించి అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆక్రమణకు పాల్పడిన వారు ఎవరైనా సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా విద్యార్థి ఉద్యమ నాయకుడి జన్మదినోత్సవం.

ముస్తాబాద్ మన సాక్షి గొంతుకు ప్రతినిధితెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం స్వామికి జన్మదినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, తంగళ్లపల్లి మండల కేటీఆర్ సేన అధ్యక్షులు నందగిరి భాస్కర్, జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు యండి.జహింగీర్, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, సుంచు గణేష్, శీలం వెంకటేష్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్ నరేంద్ర చారి,మనీష్ తదితరులు

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంద వినోద్ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల వామపక్షాల నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక చిన్న గ్రామమైన ఇదుముడిలో నుండి ప్రారంభమై ఎన్నో రాష్ట్రాలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం నడుస్తోంది, ఉద్యమ ఫలితం భాగంగానే పద్మశ్రీ అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించినదని ఈరోజుల్లో మాదిగ అనే చెప్పుకునే స్థాయికి వచ్చామంటే మంద కృష్ణమాదిగ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపుల ద్వారా త్వరలో ప్రభుత్వ ఉద్యోగాలు నోటిఫికేషన్ వస్తే మాదిగ జాతి బిడ్డలకు ఉద్యోగాలు రానున్నాయని,అలాగే ఆరోగ్యశ్రీ , పెన్షన్ పోరాటం అలాగే,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కృష్ణ మాదిగ ఫలితమే అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మరిది శ్రీనివాసరావు, యువ నాయకులు బిపి నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోటపల్లి స్వామి, మోర్ల వంశీ, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు నాగయ్య, మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ బానోత్ కొండ, టిడిపి మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు నందమూరి సత్యనారాయణ, సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పర శ్రీను, వార్డు మెంబర్లు ఎమ్మార్పీఎస్ యువ నాయకులు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య ను పరిష్కరించాలని పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బిజెపి మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు నెలలు గా రాయపోల్ గ్రామం లో నీటి ఏద్దడి కారణంగా గ్రామ పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. గతంలో పలుమార్లు పంచాయతీ సెక్రటరీకి విజ్ఞప్తి చేసిన గ్రామం లో ఉన్న నీటి సమస్య ని త్వరగా పరిష్కరించాలని, కోరినప్పుడు పై నుండి కృష్ణ వాటర్ సరిగ్గా రావడం లేదని, అరకోర సమాధానం చెప్పి దాటవేసిందని, ఇకనైనా గ్రామ సమస్య లపై ద్రుష్టి పెట్టి గతం లో ఉన్న బోర్లని ఉపయోగం లోకి తీస్కొచ్చి నీటి ఏద్ధడిని తీర్చగలరని తెలియజేస్తూ అలాగే గ్రామం లోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎంపీటీసీ దొండ విష్ణు వర్ధన్ రెడ్డి, దొండ రమణ రెడ్డి, గంగనామోని సత్యనారాయణ, కానుగుల సత్య నారాయణ, దోర్నాల నర్సింహా, మహేష్, ప్రవీణ్, అనిల్, చంటి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.